ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలుగు దినపత్రిక


| సంపటి : 3 | సంచిక :328 | హైదరాబాద్ | సోమవారం | సెప్టెంబర్ 21 2026 | పేజీలు : 4 వేల : 2/ |
|---|---|---|---|---|---|

Published From:Telangana & Andrapradesh,Hyderabad & Vijayawada.Editar:G.Srinivas,epaper.manaprajaprathinidhi,com.


# రిజిస్ట్రేషన్ కు భారీ వసూళ్ల ఆరోపణలు.... ఖమ్మం జిల్లా సత్తుపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో


సామాన్యులకు చుక్కలు చూపిస్తున్న ఖమ్మం జిల్లా సత్తుపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయము ..?రిజిస్ట్రేషన్‌కు భారీ వసూళ్ల ఆరోపణలు.. డాక్యుమెంట్ రైటర్లదే పెత్తనం...! ప్రభుత్వ కార్యాలయమా లేక మధ్యవర్తుల అడ్డానా..?ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాల్సిన సత్తుపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అవినీతి ఆరోపణలతో మరోసారి చర్చనీయాంశంగా మారింది. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో సామాన్య ప్రజలపై అదనపు ఆర్థిక భారం పడుతోందని, డాక్యుమెంట్ రైటర్ల సిండికేట్ ప్రభావం పెరిగిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.రిజిస్ట్రేషన్‌కు 20,000 ఇరవై వేల రూపాయల నుండి.30,000 ముప్పయి వేల రూపాయల వరకు అదనపు వసూళ్లు ..?




ప్రభుత్వ ఫీజులు చెల్లించిన తర్వాత కూడా ఒక్కో రిజిస్ట్రేషన్‌కు వేలల్లో డబ్బులు అదనంగా వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. వివాదాస్పద ఆస్తుల విషయంలో లక్షల రూపాయల వరకు డిమాండ్లు ఉంటాయనే ప్రచారం స్థానికంగా సాగుతోంది.**డాక్యుమెంట్ రైటర్లదే అసలు పెత్తనము ..?**ఖమ్మం జిల్లా సత్తుపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కంటే డాక్యుమెంట్ రైటర్లే రిజిస్ట్రేషన్ వ్యవహారాలను ప్రభావితం చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి ?ఆ కార్యాలయంలో జరిగే అనేక వ్యవహారాల్లో ప్రైవేట్ వ్యక్తుల జోక్యం పెరిగిందనే ఆరోపణలు ఉన్నాయి.

**ఫిర్యాదులు ఉన్న చర్యలు ఎందుకు లేవు...?**ఈ వ్యవహారంపై గతంలో ఆధారాలు పంపాలని కోరిన జిల్లా రిజిస్ట్రేషన్ అధికారుల నుంచి ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు కనిపించలేదని పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఫిర్యాదులపై విచారణ జరుగుతోందా లేదా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.!**రియల్ ఎస్టేట్ లావాదేవీలపై అనుమానాలు...అక్రమాలకు అడ్డా ..?**కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులకు నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి.అసైన్డ్, ఇనాం, ప్రభుత్వ భూములకు సంబంధించిన లావాదేవీలపై కూడా సమగ్ర విచారణ జరపాలని స్థానికులు కోరుతున్నారు.**మొద్దు నిద్రలో విజిలెన్స్ అధికారులు .?**ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఏసీబీ, విజిలెన్స్ దాడులు జరుగుతున్న నేపథ్యంలో సత్తుపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో వినిపిస్తున్న ఆరోపణలపై కూడా సమగ్ర విచారణ జరిపి, నిజానిజాలు వెలికితీయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఆరోపణలు నిజమైతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. **వేచి చూడండి అతి త్వరలో మీ ముందుకు మరో సంచలనాత్మక కథనంతో మీ మా మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రికలో**











ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దినపత్రిక

| సంపటి : 3 | సంచిక :328 | హైదరాబాద్ | సోమవారం | సెప్టెంబర్ 21 2026 | పేజీలు : 4 వేల : 2/ |
|---|---|---|---|---|---|

Published From:Telangana & Andrapradesh,Hyderabad & Vijayawada.Editar:G.Srinivas,epaper.manaprajaprathinidhi,com.

## నైరుతి రుతుపవనాల తిరోగమనం ప్రారంభం

- రెండు రోజుల ఆలస్యంగా ఉపసంహరణ
- దేశవ్యాప్తంగా 15 శాతం వర్షపాతం లోటు
- ఎల్‌నినో ప్రభావంతో తగ్గిన వర్షాలు
- రాజస్థాన్ నుంచి వెనక్కి వెళ్తున్న రుతుపవనాలు



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20 (మనప్రజాప్రతినిధి) :దేశంలో నైరుతి రుతుపవనాల కాలం ముగింపు దశకు చేరుకుంది. పశ్చిమ రాజస్థాన్‌లోని కొన్ని ప్రాంతాల నుంచి నైరుతి రుతుపవనాల తిరోగమనం ప్రారంభమైనట్లు భారత వాతావరణ శాఖ వెల్లడించింది. సాధారణంగా సెప్టెంబర్ 17 నుంచే ఈ ప్రక్రియ ప్రారంభం కావాల్సి ఉండగా, ఈ ఏడాది రెండు రోజుల 2

## స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి



- విడదల రజిని పిలుపు
- పార్టీ ఐక్యతే విజయానికి బలం
- ప్రజల మధ్యకు వెళ్లాలని సూచన
- కార్యకర్తలకు గుర్తింపు కార్డుల పంపిణీ 2

## రంగారెడ్డి కాంగ్రెస్‌కు కొత్త బాధ్యతలు



- పారిజాత నర్సింహారెడ్డి మర్యాదపూర్వక భేటీ
- మహేష్ కుమార్ గౌడ్‌కు పుష్పగుచ్ఛం అందజేత
- పార్టీ బలోపేతంపై చర్చ 2

## జైశంకర్ దంపతులకు ఎస్ఐఆర్ నోటీసులు



- 'అన్‌మ్యాప్డ్' జాబితాలో కేంద్ర మంత్రి పేరు
- ప్రవీణ్ సూద్, ఉపేంద్ర ద్వివేదీ కుటుంబాలకు నోటీసులు
- ఓటరు వివరాల సరిపోలికలో తేడాలే కారణం 2

## తేజస్‌లో జపాన్ వాయుసేన చీఫ్



- భారత్‌జపాన్ సంయుక్త విన్యాసాల్లో కీలక ఘట్టం
- జపాన్ చీఫ్‌తో కలిసి ప్రయాణించిన ఐఏఎఫ్ చీఫ్
- జోధ్‌పూర్‌లో వీర్ గార్డియన్2026 విన్యాసాలు 2

## అకాలీ దళ్ నేతపై అత్యాచారం కేసు

- చావ్లాపై మహిళ ఫిర్యాదు
- వసతి గృహంలో అత్యాచారం చేశారని ఆరోపణ
- ఆరోపణలను ఖండించిన చావ్లా




చండీగఢ్ సెప్టెంబర్ 20 (మనప్రజాప్రతినిధి): శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ (ఎస్జీపీసీ) సభ్యుడు, శిరోమణి అకాలీ దళ్ సీనియర్ నేత అమర్‌జిత్ సింగ్ చావ్లాపై ఓ మహిళ అత్యాచారం ఆరోపణలు చేసింది. ఆనంద్‌పూర్ సాహిబ్‌లోని యాత్రికుల వసతి గృహంలో తనను బంధించి అత్యాచారానికి పాల్పడ్డారని ఆరోపిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసింది.సంగ్రూర్ జిల్లాకు చెందిన ఆ మహిళ ప్రస్తుతం బహ్రెయిన్‌లో నివసిస్తోంది. అకాలీ దళ్ నాయకురాలు రూప్ కౌర్ సంధు ఫేస్‌బుక్ పేజీ ద్వారా విడుదల చేసిన వీడియోలో ఆమె ఈ ఆరోపణలు చేసింది. ఆగస్టు 21న ఆనంద్‌పూర్ సాహిబ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపింది. ఫిర్యాదుకు ముందు పలు సిక్కు సంస్థలను సంప్రదించినట్లు పేర్కొంది.అకాల్ తఖ్త్ అదనపు హెడ్ గ్రంథి మల్కిత్ సింగ్, తఖ్త్ కేశ్‌గఢ్ సాహిబ్ డ్రైవర్ మోహన్ సింగ్ తనకు అసభ్యకరమైన సందేశాలు పంపారని కూడా ఆమె ఆరోపించింది. అయితే ఈ ఇద్దరిపై కేసు



2


## మోదీ మిమిక్రీపై బీజేపీ ఆగ్రహం



- రాహుల్ కార్యక్రమంలో మిమిక్రీపై రాజకీయ దుమారం
- కాంగ్రెస్‌పై బీజేపీ నేతల తీవ్ర విమర్శలు
- మిమిక్రీ మాత్రమేనన్న కాంగ్రెస్ నేతలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20 (మనప్రజాప్రతినిధి): మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో కాంగ్రెస్ నిర్వహించిన 'ఛాత్రోంకీ గూంజ్' కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీని అనుకరిస్తూ జరిగిన మిమిక్రీపై బీజేపీ, కాంగ్రెస్ మధ్య మరోసారి మాటల యుద్ధం మొదలైంది. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ సమక్షంలో హాస్యకారుడు పుల్కిత్ మణి మోదీ హావభావాలు, మాట్లాడే తీరును అనుకరించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఈ ఘటనపై బీజేపీ నేతలు తీవ్రంగా 2

## మహారాజుల కాలనీలో వైభవంగా వినాయక నవరాత్రి పూజలు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక :గుర్రంపోడు, సెప్టెంబర్ 20:గుర్రంపోడు మండల కేంద్రంలోని మహారాజుల కాలనీలో వినాయక నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. వేడుకల్లో భాగంగా 7 వ రోజు గణనాథునికి ప్రత్యేక పూజలను రేపాక లక్ష్మయ్య – సుచరిత, మరియు రావులపాటి నరేష్ – నాగమ్మ దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితులు కిరణాచార్యులు భక్తిశ్రద్ధలతో వినాయకునికి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు, అలంకరణలు జరిపారు. అనంతరం భక్తులకు మంత్రపుష్పాలు అందించి, వేద ఆశీర్వచనాలు అందజేశారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో శ్రీనాథ్, మంజునాథ్, నితీష్ కుమార్, రేపాక నాగయ్యతో పాటు స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. వినాయక నవరాత్రి పూజల నిర్వహణతో మహారాజుల కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది.

మన ప్రజాప్రతినిధి

సోమవారం 21 సెప్టెంబర్ 2026

# నైరుతి రుతుపవనాల తిరోగమనం ప్రారంభం


మెదటి పేజీ తరువాయి

ఆలస్యంగా సెప్టెంబర్ 19న ప్రారంభమైంది. భారత వాతావరణ శాఖ అంచనాల ప్రకారం రాబోయే మూడు నుంచి నాలుగు రోజుల్లో రాజస్థాన్‌లోని మరిన్ని ప్రాంతాలతో పాటు పంజాబ్, కచ్, సౌరాష్ట్ర ప్రాంతాల నుంచి కూడా రుతుపవనాలు వెనక్కి వెళ్లే అవకాశం ఉంది. వాతావరణ పరిస్థితులు దీనికి అనుకూలంగా మారుతున్నట్లు అధికారులు పేర్కొన్నారు.ఈ ఏడాది జూన్ 4న కేరళలోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు క్రమంగా దేశవ్యాప్తంగా విస్తరించాయి. జులై 9 నాటికి దేశమంతా వ్యాపించిన రుతుపవనాలు ఇప్పుడు ఉపసంహరణ దశలోకి ప్రవేశించాయి. అయితే ఈ సీజన్‌లో దేశంలోని అనేక ప్రాంతాల్లో ఆశించిన స్థాయిలో వర్షపాతం నమోదు కాలేదు. జూన్ 4 నుంచి సెప్టెంబర్ 19 వరకు దేశవ్యాప్తంగా సగటున 15 శాతం వర్షపాతం లోటు నమోదైంది. దక్షిణ ద్వీపకల్ప ప్రాంతంలో పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉండగా, అక్కడ 29 శాతం లోటు వర్షపాతం నమోదైంది. జూన్ నెలలో 35 శాతం వర్షపాతం లోటు నమోదవగా, జులైలో మాత్రమే సాధారణం కంటే స్వల్పంగా అధిక వర్షపాతం కురిసింది.ఆగస్టు నెలలో కూడా వర్షాలు ఆశించిన స్థాయిలో కురవలేదు. 2001 తర్వాత ఆగస్టు నెలలో నమోదైన అత్యల్ప వర్షపాతాల్లో ఇది ఏడో స్థానంలో నిలిచింది. వ్యవసాయ రంగంపై దీని ప్రభావం కనిపించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఈ ఏడాది వర్షపాతం తగ్గడానికి ప్రధాన కారణంగా ఎల్‌నినో పరిస్థితులను వాతావరణ నిపుణులు పేర్కొంటున్నారు. పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన ఉష్ణోగ్రతల మార్పులు ప్రపంచ వాతావరణంపై ప్రభావం చూపాయని వివరించారు. ఎల్‌నినో ప్రభావంతో సాధారణ వర్షాలు తగ్గడంతో పాటు కొన్ని ప్రాంతాల్లో అకాల వర్షాలు, ఉరుములు, మెరుపులు, వడగండ్ల వానలు కూడా నమోదయ్యాయి. రుతుపవనాల ఉపసంహరణ పూర్తయ్యే వరకు కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

# రంగారెడ్డి కాంగ్రెస్‌కు కొత్త బాధ్యతలు



హైదరాబాద్, సెప్టెంబర్ 20 (మనప్రజాప్రతినిధి) రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా నియమితులైన పారిజాత నర్సింహారెడ్డి తన భర్తతో కలిసి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల పార్టీ అధిష్ఠానం ఆమెను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా నియమించిన నేపథ్యంలో ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఆమె తన బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు.ఎఈ సందర్భంగా పారిజాత నర్సింహారెడ్డి దంపతులు మహేష్ కుమార్ గౌడ్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా స్థాయిలో పార్టీ కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో జిల్లా కమిటీ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.భేటీలో రంగారెడ్డి జిల్లాలో పార్టీ పరిస్థితులు, కార్యకర్తల సమన్వయం, సంస్థాగత బలోపేతం వంటి అంశాలు చర్చకు వచ్చినట్లు తెలిసింది. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్ఠం చేయాల్సిన అవసరంపై అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ప్రజా సమస్యలపై పార్టీ పోరాటాలను మరింత విస్తరించాలని కూడా చర్చించినట్లు సమాచారం కొత్తగా బాధ్యతలు స్వీకరించిన పారిజాత నర్సింహారెడ్డికి మహేష్ కుమార్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తూ జిల్లాలో కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయాలని సూచించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజలకు చేరువయ్యే కార్యక్రమాలను చేపట్టాలని సూచించినట్లు తెలిసింది.రంగారెడ్డి జిల్లా రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీకి బలమైన స్థానం కల్పించేందుకు సమష్టి కృషి అవసరమని ఈ సందర్భంగా నాయకులు అభిప్రాయపడ్డారు. పార్టీ నాయకత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. జిల్లా అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ పాత్రను మరింత బలోపేతం చేయాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు.ఈ మర్యాదపూర్వక భేటీతో జిల్లా కాంగ్రెస్ నాయకత్వం మరియు రాష్ట్ర పార్టీ నాయకత్వం మధ్య సమన్వయం మరింత బలపడుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. రానున్న రోజుల్లో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తూ ప్రజల్లో కాంగ్రెస్ ప్రభావాన్ని పెంచేందుకు కృషి చేయనున్నట్లు నాయకులు తెలిపారు.

# అకాలీ దళ్ నేతపై అత్యాచారం కేసు

నమోదు కాలేదు.చావ్లాపై మహిళ ఫిర్యాదు మేరకు అత్యాచారంతో పాటు పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఆరోపణలకు సంబంధించిన ఆధారాలను సేకరించి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు. మరోవైపు ఎస్జీపీసీ ప్రధాన కార్యదర్శి కుల్వంత్ సింగ్ మన్నన్ స్పందిస్తూ.. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇద్దరు ఉద్యోగులను సస్పెండ్ చేసినట్లు తెలిపారు. ఈ ఘటనపై సమగ్ర విచారణకు ఎస్జీపీసీ అధ్యక్షుడు హర్జిందర్ సింగ్ ధామి ఆదేశించినట్లు వెల్లడించారు. అయితే తనపై వచ్చిన ఆరోపణలను అమర్‌జిత్ సింగ్ చావ్లా ఖండించారు. అవన్నీ అవాస్తవాలు, కల్పిత ఆరోపణలని పేర్కొన్నారు. పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాజకీయ ఉద్దేశాలతోనే తనపై ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు.


మెదటి పేజీ తరువాయి

# మోదీ మిమిక్రీపై బీజేపీ ఆగ్రహం

స్పందించారు. కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి తదితరులు రాహుల్‌గాంధీ తీరును విమర్శించారు. మోదీ దివంగత తల్లికి సంబంధించిన వ్యాఖ్యలను కూడా ఈ కార్యక్రమంలో ప్రస్తావించడాన్ని వారు తప్పుబట్టారు.కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు, బీజేపీ అధికార ప్రతినిధి సీఆర్ కేశవన్ కూడా విమర్శలు చేశారు. కాంగ్రెస్ రాజకీయ విమర్శలకు బదులుగా హాస్య కార్యక్రమాలను ప్రోత్సహిస్తోందని వారు వ్యాఖ్యానించారు. మరోవైపు కాంగ్రెస్ నేతలు మాత్రం ఇది మిమిక్రీ మాత్రమేనని, రాజకీయ వ్యంగ్యానికి ప్రజాస్వామ్యంలో స్థానం ఉందని పేర్కొన్నారు.ఈ ఘటనతో కాంగ్రెస్, బీజేపీ మధ్య రాజకీయ విమర్శలు మరింత తీవ్రంగా మారాయి. కార్యక్రమంలో విద్యార్థుల సమస్యలు, విద్య, ఉద్యోగాలు తదితర అంశాలపై రాహుల్‌గాంధీ మాట్లాడినప్పటికీ, మోదీ మిమిక్రీ వివాదమే ప్రస్తుతం ప్రధాన చర్చగా మారింది



# స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి


మెదటి పేజీ తరువాయి


చిలకలూరిపేట, సెప్టెంబర్ 20 (మనప్రజాప్రతినిధి) రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని మాజీ మంత్రి విడదల రజిని పిలుపునిచ్చారు. చిలకలూరిపేట పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆమె ఆధ్వర్యంలో నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశంలో పార్టీ ఐక్యత, సంస్థాగత బలోపేతం, ప్రజా సమస్యలపై చేపట్టాల్సిన కార్యక్రమాలు, ఎన్నికల వ్యూహాలపై సుదీర్ఘంగా చర్చించారు. స్థానిక ఎన్నికల్లో ప్రతి వార్డులో పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా విడదల రజిని మాట్లాడుతూ తమ హయాంలో చిలకలూరిపేట అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలే పార్టీకి ప్రధాన బలమని పేర్కొన్నారు. ప్రజల కోసం చేసిన పనులను ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని, అదే నమ్మకంతో 48 వార్డుల్లో పార్టీ శ్రేణులు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు చేసిన మేలే పార్టీకి బలమని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగాలని అన్నారు. గణపవరం, పసుమర్రు, మానుకొండవారిపాలెం గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం చేసిన అంశాన్ని ప్రస్తావిస్తూ, ఆ నిర్ణయం పూర్తిగా అభివృద్ధి దృష్టితో తీసుకున్నదేనని వివరించారు. విలీన గ్రామాలకు మెరుగైన మౌలిక సదుపాయాలు, పౌర సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఆ చర్య చేపట్టినట్లు తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలను మరింత విస్తృతంగా అమలు చేయాలనే లక్ష్యంతో తీసుకున్న నిర్ణయాలను రాజకీయ కోణంలో చూడకూడదని అన్నారు.ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవడం ప్రతి కార్యకర్త బాధ్యత అని విడదల రజిని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే కాకుండా నిరంతరం ప్రజలతో మమేకమై ఉండాలని సూచించారు. ప్రతి వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి వాటి పరిష్కారం కోసం పోరాడాలని, ప్రజల తరఫున గళం వినిపించాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి ఒక్కరిని తాను ఎప్పటికీ మర్చిపోనని తెలిపారు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన నాయకులు, కార్యకర్తల పాత్ర ఎంతో గొప్పదని కొనియాడారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని పేర్కొంటూ, ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. వ్యక్తిగత విభేదాలకు తావులేకుండా పార్టీ ప్రయోజనాల కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడమే నిజమైన పాలనకు నిదర్శనమని విడదల రజిని అన్నారు. ప్రజల సమస్యలు, అభివృద్ధి, సంక్షేమం విషయంలో ప్రభుత్వాల పనితీరును ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం పార్టీలో వివిధ హోదాల్లో నియమితులైన నాయకులు, కార్యకర్తలకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు చిట్టా విజయ భాస్కర్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జైశంకర్ దంపతులకు ఎస్ఐఆర్ నోటీసులు


మెదటి పేజీ తరువాయి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20 (మనప్రజాప్రతినిధి): కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, ఆయన భార్య క్యోకో ఎస్. జైశంకర్‌కు ఎన్నికల సంఘం ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా పునఃసమీక్ష (ఎస్ఐఆర్)లో భాగంగా నోటీసులు జారీ చేసింది. గత ఎస్ఐఆర్ జాబితాలోని వివరాలతో ప్రస్తుత ఓటరు వివరాలు సరిపోలకపోవడంతో 'అన్‌మ్యాప్డ్ విత్ లాస్ట్ ఎస్ఐఆర్' కేటగిరీలో ఈ నోటీసులు జారీ చేసినట్లు సమాచారం.జైశంకర్ దంపతులతో పాటు సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్, ఆయన భార్య వనితా సూద్, తల్లి కమ్లేశ్ సూద్‌కు కూడా నోటీసులు ఇచ్చారు. మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేదీ, ఆయన భార్య సునితా ద్వివేదీ పేర్లు కూడా ఈ జాబితాలో ఉన్నట్లు వెల్లడైంది.కాగా, సీపీఎం రాజ్యసభ సభ్యుడు జాన్ బ్రిట్టాస్ భార్య షీబా బ్రిట్టాస్, కుమారుడు ఆనంద్ బ్రిట్టాస్ వివరాల్లోనూ కొన్ని తేడాలు గుర్తించినట్లు సమాచారం. షీబా పేరులో వ్యత్యాసం, ఆనంద్ బ్రిట్టాస్ విషయంలో తల్లిదండ్రుల పేరుకు సంబంధించిన వివరాల్లో సరిపోలిక లేకపోవడం వంటి అంశాలను అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది.జైశంకర్ దంపతులు న్యూఢిల్లీ నియోజకవర్గంలోని సుందర్‌బాఘ్ ప్రాంతంలో ఓటర్లుగా నమోదై ఉన్నారు. జనరల్ ఉపేంద్ర ద్వివేదీ కుటుంబ సభ్యులు, జాన్ బ్రిట్టాస్ కుటుంబ సభ్యులు కూడా ఇదే నియోజకవర్గ పరిధిలో ఓటర్లుగా ఉన్నట్లు సమాచారం. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఇలాంటి నోటీసులు రావడం ఓటు హక్కు రద్దయినట్లు అర్థం కాదని, సంబంధిత వివరాలను పరిశీలించి ధ్రువీకరించే ప్రక్రియలో భాగమేనని ఎన్నికల సంఘం విధానం సూచిస్తోంది.

# తేజస్‌లో జపాన్ వాయుసేన చీఫ్


మెదటి పేజీ తరువాయి

జోధ్‌పుర్, సెప్టెంబర్ 20 (మనప్రజాప్రతినిధి):

భారత్‌కు చెందిన తేలికపాటి యుద్ధవిమానం తేజస్‌లో జపాన్ ఎయిర్ సెల్ఫ్ డిఫెన్స్ ఫోర్స్ అధిపతి జనరల్ టకెహిరో మొరిటా ప్రయాణించారు. భారత వాయుసేన చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ కూడా ఆయనతో కలిసి తేజస్‌లో ప్రయాణించారు. భారత్‌జపాన్ ద్వైపాక్షిక వాయుసేన సంయుక్త విన్యాసాలు 'వీర్ గార్డియన్ 2026'లో భాగంగా ఆదివారం జోధ్‌పుర్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ నుంచి ఈ కార్యక్రమం నిర్వహించారు. భారత పైలట్‌తో కలిసి జనరల్ టకెహిరో మొరిటా తేజస్‌లో ప్రయాణించగా, ఐఏఎఫ్ చీఫ్ మరో తేజస్ విమానాన్ని స్వయంగా నడిపారు.ఈ సంయుక్త విన్యాసాల్లో ఇరు దేశాల వాయుసేనలు యుద్ధ వ్యూహాలు, కార్యకలాపాలపై పరస్పరం అవగాహన పంచుకున్నాయి. భారత వాయుసేన తరఫున సుఖోయ్30 ఎంకేఐ, రఫేల్, ఎల్‌సీఏ తేజస్ యుద్ధవిమానాలు పాల్గొనగా.. జపాన్ వాయుసేన తరఫున ఎఫ్2ఏ ఫైటర్ జెట్ పాల్గొంది.

# ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకే కాంగ్రెస్ ఫామ్‌హౌస్ రాజకీయాలు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సెప్టెంబర్ 20 చిన్నకోడూరు:కాళేశ్వరం ప్రాజెక్టు కూలిందని రేవంత్ రెడ్డి తప్పుడు ఆరోపణలు అబద్ధమని తేలిపోవడంతో అది తట్టుకోలేక మతిపోయి లేని ఫామ్ హౌస్ లు సృష్టించి ఎలాంటి దుచర్యాలకు పాల్పడుతున్నారు.రాష్ట్రంలో ప్రజా సమస్యలు, రైతుల ఇబ్బందులు, సాగునీరు, ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు, కాళేశ్వరం ప్రాజెక్టు పునరుద్ధరణ వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించాల్సిన సమయంలో ప్రతిపక్ష నేతలు, ముఖ్యంగా మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావును లక్ష్యంగా చేసుకుని రాజకీయ విమర్శలకు ప్రాధాన్యం ఇవ్వడం సరికాదని సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షులు కాముని ఉమేష్ చంద్ర అన్నారు. ఆదివారం చిన్నకోడూర్‌లో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, సర్పంచ్ యాట యాదగిరి, తీపిరెడ్డి వెంకట్‌రెడ్డిలతో కలిసి ఆయన మాట్లాడారు. ఇటీవల కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్సీలు సిద్దిపేట పరిధిలోని రంగానాయకసాగర్ ప్రాంతంలో హరీశ్‌రావుకు సంబంధించిన వ్యవసాయ భూములను పరిశీలించడం రాజకీయ వివాదానికి దారితీసిందని ఉమేష్ చంద్ర పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తదితరులు హరీశ్‌రావు భూముల విషయంలో అవకతవకలపై దర్యాప్తు కోరుతూ ఆరోపణలు చేశారు. కానీ హరీశ్‌రావు మాత్రం తన ఆస్తుల వివరాలను ఎన్నికల అఫిడవిట్లలో వెల్లడించానని, తన భూములను ప్రత్యక్షంగా చూపించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని చెబుతున్న కాంగ్రెస్ అందుకు సమాధానం ఎందుకు చెప్పడంలేదు.'వ్యవసాయ భూమిని ఫామ్‌హౌస్‌గా చిత్రీకరించడం సరికాదు'కాంగ్రెస్ నేతల పర్యటనపై స్పందించిన ఉమేష్ చంద్ర, వ్యవసాయ క్షేత్రం, ఫామ్‌హౌస్ మధ్య తేడాను ప్రజలకు వివరించాలని కోరారు. హరీశ్‌రావు వ్యవసాయ భూములపై కాంగ్రెస్ నేతలు చేసిన ఆరోపణలు వాస్తవాల ఆధారంగా ఉన్నాయా లేదా అన్నది అధికారిక రికార్డులు, భూమి పత్రాలు, సంబంధిత శాఖల విచారణ ద్వారా తేల్చాలని ఆయన అన్నారు. ఆరోపణలు ఉంటే ఆధారాలతో బయటపెట్టాలి. విచారణ జరిపించాలనుకుంటే చట్టబద్ధమైన సంస్థల ద్వారా నిష్పక్షపాతంగా విచారణ జరపాలి. రాజకీయ పర్యటనల ద్వారా హరీష్ రావు పైన అబద్ధపు ఆరోపణలు చేయడం వల్ల వాస్తవాలు తేలవు అని ఉమేష్ చంద్ర అన్నారు.రైతులకు నీళ్లు, పంటలకు మద్దతు, పూర్తయిన ఇందిరమ్మ ఇళ్లకు బిల్లులు, ప్రజలకు సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై ప్రభుత్వం పని చేయకుండా. కెసిఆర్ హరీష్ రావు గార్ల పైన ఆరోపణలు చేయడం వల్ల ప్రజల సమస్యలు పరిష్కారం కావు అని ఉమేష్ చంద్ర అన్నారు.హరీశ్‌రావు సవాల్‌ను స్వీకరించాలి.తనపై వస్తున్న ఆరోపణలపై హరీశ్‌రావు ఇప్పటికే తన ఆస్తుల వివరాలు ఎన్నికల అఫిడవిట్లలో ఉన్నాయని, అవసరమైతే వాటిని పరిశీలించవచ్చని పేర్కొన్నారని ఉమేష్ చంద్ర గుర్తుచేశారు.హరీశ్‌రావుపై ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్ నేతలు ఆధారాలతో ప్రజల ముందుకు రావాలని, ప్రభుత్వం ఏదైనా అక్రమం జరిగిందని భావిస్తే చట్టబద్ధమైన విచారణ జరిపించాలని ఆయన కోరారు.రాజకీయ విమర్శలు ప్రజాస్వామ్యంలో సహజం. కానీ వ్యక్తిగత ఆరోపణలకు ఆధారాలు ఉండాలి. వాస్తవాలు బయటపడాలంటే అధికారిక రికార్డులు, విచారణలు, న్యాయపరమైన ప్రక్రియలే ప్రమాణంగా ఉండాలి. ప్రభుత్వం ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలి" అని కాముని ఉమేష్ చంద్ర అన్నారు.లోకల్ నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలని లేకుంటే తగిన గుణపాఠం చెపాల్సి వస్తుందని హెచ్చరించారు.కాంగ్రెస్ నాయకులు కుక్కలు మొరిగినట్లు మాట్లాడితే మీ అబద్ధపు మాటలు నిజం కావని ప్రజల్లో మీకు తగిన గుణపాఠం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, సర్పంచ్ యాట యాదగిరి, తీపిరెడ్డి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# 51 శాతం ఫిట్ మెంట్ తో పిఆర్సిని వెంటనే ప్రకటించాలి




మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక సెప్టెంబర్ 20 సిద్దిపేట: తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు చిట్యాల విజేందర్ రెడ్డి. అధ్యక్షతన ఉపాధ్యాయ భవన్ సిద్దిపేటలో నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర అసోసియేట్ అద్యక్షులు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ చర్చల పేరుతోటి ఉద్యోగ ఉపాధ్యాయులను వంచించకుండా 51 శాతం ఫిట్ మెంట్ తో పి ఆర్ సి ని వెంటనే ప్రకటించి అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూలై 2023 నుండి అమలు చేయాల్సినటువంటి నూతన పిఆర్సి ని ఆర్థిక సాకు తో వాయిదా వేయడం తగదని, డిఏలు పెండింగ్ లో పెట్టడం సరికాదని ఒకవేళ నిజంగా ఆర్థిక ఇబ్బందులు ఉంటే రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి ఉండేదా. అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా వెంటనే ప్రభుత్వ హామీలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..రాష్ట్ర కార్యదర్శి దామెర రాజయ్య మాట్లాడుతూ నూతన జిల్లాలకు టీజీఎల్ఐ కార్యాలయాలు కేటాయించకపోవడం వలన ఉపాధ్యాయులు ఉమ్మడి జిల్లాలోని సంగారెడ్డి లో ఉన్న కార్యాలయానికి వెళ్లి పనులు చేసుకోవడం ఇబ్బందిగా మారిందని వెంటనే నూతన జిల్లాలకు టీజీఎల్ఐ కార్యాలయాలను కేటాయించాలని, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ పేరిట గ్రామాలలో ఉన్న మండల పరిషత్, జిల్లా పరిషత్ పాఠశాలలు మూసివేయకుండా ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ దర్శిని సంపాదకులు సందులపురం కనకయ్య మాట్లాడుతూ ఈ హెచ్ ఎస్ ప్రీమియం నెల నెల వేతనాలలో కట్ చేస్తున్నప్పటికి నెట్ వర్క్ ఆసుపత్రులలో ఈహెచ్ఎస్ స్కీం పై ఆరోగ్య సేవలు అందకపోవడం విచారకరమని వెంటనే నెట్ వర్క్ ఆసుపత్రులలో ఈ హెచ్ ఎస్ సేవలను అమలు చేయాలని, కె జి బి వి ఉపాధ్యాయినిల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇట్టి సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్ రాష్ట్ర కౌన్సిలర్ జమీర్ మొహియోద్దీన్, జిల్లా ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, మల్లేశం, అజీజ్, పాపిరెడ్డి, జిల్లా కార్యదర్శులు సత్యనారాయణ, శివాజీ, రాములు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నరసింహపురం మరియు కొవ్వాడ గ్రామాలలో వైవిధ్యమైన ఆహారం.. మెరుగైన ఆరోగ్యం





భీమవరం,సెప్టెంబర్ 20ప్రజా ప్రతినిధి దినపత్రిక న్యూస్ రిపోర్టర్.:పోషణ మాసోత్సవాల్లో భాగంగా నరసింహపురం, కొవ్వాడ గ్రామాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సమతుల ఆహారం, ఆహార వైవిధ్యం, అంగన్వాడీ కేంద్రాల్లో వేడి భోజనం, సమాజ బాధ్యత, పీఎంఎంవీవై, నవచేతన స్క్రీన్, అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించే పీపీ-1, పీపీ-2 కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రోటీన్ వినియోగంపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు.ఆరోగ్యకరమైన జీవనానికి ప్రతిరోజూ వివిధ రకాల పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవడం ఎంతో అవసరమని పీడీ డి. శ్రీలక్ష్మి తెలిపారు. ధాన్యాలు, చిరుధాన్యాలు, పప్పులు, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పాలు, పెరుగు, గింజలు, విత్తనాలు వంటి వివిధ ఆహార పదార్థాలను రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలని సూచించారు. ఆహారంలో వైవిధ్యం పాటించడం ద్వారా శరీరానికి అవసరమైన వివిధ పోషకాలు సమృద్ధిగా లభిస్తాయని తెలిపారు.శరీర ఎదుగుదల, కండరాల నిర్మాణం, రోగనిరోధక శక్తికి ప్రోటీన్ ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. పప్పులు, శనగలు, పెసలు, సోయా, గుడ్లు, పాలు, పెరుగు, చేపలు తదితర ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారాన్ని తగిన మోతాదులో తీసుకోవాలని సూచించారు. ఉప్పు, చక్కెర, నూనె వినియోగాన్ని తగ్గించి, తాజా మరియు సహజమైన ఆహారానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.చిన్న వయస్సు నుంచే సమతుల ఆహారపు అలవాట్లను పెంపొందించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చని సీడీపీఓ టి.కె.వి. లక్ష్మీకాంతం తెలిపారు.కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్‌వైజర్ డి. అనిల్‌కుమారి, షాహీదా ఖానుమ్,అంగన్వాడీ కార్యకర్తలు నారాయణమ్మ, ఇందిర, అంగన్వాడీ నిర్వహణ కమిటీ సభ్యులు, ఆరోగ్య సిబ్బంది, తల్లులు పాల్గొన్నారు. భీమవరం అర్బన్, రూరల్ సెక్టార్ల పరిధిలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ మాసోత్సవాల కార్యక్రమాలను నిర్వహించారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం...

## రెస్ట్ హౌస్ రోడ్డులో అన్న సమారాధనను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు



భీమవరం సెప్టెంబర్ 20 మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక :భీమవరం అన్నం పరబ్రహ్మ స్వరూపమని, దైవారాధన మించి భక్తిభావం మరొకటి లేదని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం రెస్ట్ హౌస్ రోడ్డులోని రామాలయం వద్ద శ్రీవరసిద్ధి వినాయక చవితి 4వ వార్షిక మహోత్సవంలో భాగంగా రాక్ స్టార్ యూత్ అధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన అన్న సమారాధనను ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. ఎమ్మెల్యే అంజిబాబు మహా నివేదనకు హారతులు ఇచ్చి పూజలు చేశారు. అనంతరం వేలాది మంది భక్తులు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో ఏపిఐఐసి డైరెక్టర్ చెనమల్ల చంద్రశేఖర్, బీజేపీ పట్టణ పడమర విభాగం అధ్యక్షులు వబిలిశెట్టి ప్రసాద్ రావు, రాక్ స్టార్ యూత్ సభ్యులు కొక్కిరి వంశీ, విజ్జురోతి నవీన్, కాసరపు సురేష్, అడపా లోకేష్, బొబ్బిలి ధనుష్, యిరసాల బ్రదర్స్, హితేష్, సాయి, రామ్ ప్రసాద్ భక్తులు పాల్గొన్నారు.

# సిద్ధిపేటలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధనపై సమావేశం



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సెప్టెంబర్ 20 సిద్దిపేట:సిద్ధిపేట పట్టణంలో "42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన ఎలా అనే అంశంపై బీసీ హక్కుల సాధన సంఘం అధ్యక్షులు కాజీపేట సత్యనారాయణ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీ ఇంటలెక్టువల్స్ ఫోరం బిసిఐఎఫ్ చైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి. చిరంజీవులు ముఖ్య అతిథిగా, కాకతీయ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ శేషు ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా టి. చిరంజీవులు మాట్లాడుతూ, తెలంగాణలో బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు సాధించాలంటే బీసీలు ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా ఉద్యమాల ద్వారా మాత్రమే ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచి హక్కులను సాధించుకోగలమని పేర్కొన్నారు.బీసీలు ఉద్యమించకపోతే తమ సమస్యలను ప్రభుత్వాలు తగినంతగా పట్టించుకునే అవకాశం ఉండదని ఆయన అన్నారు. తమిళనాడులో సామాజిక న్యాయం, రిజర్వేషన్ల కోసం జరిగిన దీర్ఘకాలిక ఉద్యమాల ఫలితంగా అక్కడ రిజర్వేషన్ల విస్తరణ జరిగిందని ఆయన వివరించారు.బీసీలకు రాజకీయ అధికారం మరియు నిర్ణయాత్మక ప్రాతినిధ్యం లభించినప్పుడే వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని చిరంజీవులు పేర్కొన్నారు. తెలంగాణలో బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలు కలిపి రాష్ట్ర జనాభాలో పెద్ద భాగాన్ని కలిగి ఉన్నప్పటికీ, రాజకీయ అధికారంలో వారి జనాభాకు అనుగుణమైన ప్రాతినిధ్యం ఇంకా సాధించాల్సి ఉందన్నారు.సామాజిక న్యాయం సాధించాలంటే "జనాభాకు అనుగుణంగా వాటా ఆత్మగౌరవం అధికారం" అనే లక్ష్యంతో బీసీలు సంఘటితంగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.కాకతీయ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ శేషు మాట్లాడుతూ, తెలంగాణలో బీసీ వర్గాలకు గత అనేక దశాబ్దాలుగా ఎదురైన సామాజిక, రాజకీయ, ఆర్థిక అన్యాయాలను సమీక్షించాల్సిన అవసరం ఉందన్నారు. బీసీలు తమ హక్కుల కోసం ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాటం చేసినప్పుడే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు.ఈ సమావేశానికి ఎల్. సాయిబాబా అధ్యక్షత వహించారు. హైదరాబాద్ నుంచి బీసీ ఇంటలెక్టువల్స్ ఫోరం ప్రతినిధులు అవ్వారు వేణు, చెన్న శ్రీకాంత్, లింగేశ్ ముదిగొండ శ్రీనివాస్ గుండ్ల జనార్ధన్ బత్తుల నారాయణ పెందొట శ్రీనివాస్ చేంద్రశేకర చారీ తదితరులు పాల్గొన్నారు.సమావేశంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం భవిష్యత్‌లో చేపట్టాల్సిన కార్యక్రమాలు, బీసీలను గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు సంఘటితం చేయడం, ప్రజల్లో రాజకీయసామాజిక చైతన్యం పెంపొందించడం వంటి అంశాలపై చర్చించారు.

# జవహర్ నగర్‌లో ఉచిత వైద్య శిబిరం




మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మేడ్చల్:స్మైల్ ఫౌండేషన్ సహకారంతో యూనివర్సల్ హ్యూమానిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణ.మేడ్చల్ జిల్లా కేసీఆర్ సర్కిల్ జవహర్ నగర్ ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని జవహర్ నగర్ డివిజన్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. స్మైల్ ఫౌండేషన్ సహకారంతో యూనివర్సల్ హ్యూమానిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బీజేఆర్ నగర్ మామిడి తోటలో ఉదయం 10.30 గంటలకు శిబిరం ప్రారంభం జరిగింది.ఈ శిబిరంలో జనరల్ ఫిజీషియన్, ఆర్థోపెడిక్, చిన్నారుల వైద్య నిపుణులు అందుబాటులో ఉండి ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన ఆరోగ్య సూచనలు అందించారు. సాధారణ అనారోగ్య సమస్యలు, కీళ్ల నొప్పులు, ఎముకలకు సంబంధించిన సమస్యలు, చిన్నారుల ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు వైద్యులను సంప్రదించవచ్చని నిర్వాహకులు తెలిపారు.వైద్య ఖర్చులు భరించలేని పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఈ శిబిరం ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. పరిసర ప్రాంతాల ప్రజలు కుటుంబ సభ్యులతో కలిసి హాజరై ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నారులు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.శిబిరం విజయవంతానికి జవహర్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ కుటుంబ సభ్యులు సమయానికి హాజరై సహకరించాలని డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.కార్యక్రమ ఏర్పాట్లలో యూనివర్సల్ హ్యూమానిటీ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు కొలిపాక సాయికిరణ్, కొలిపాక కళ్యాణి పాల్గొని శిబిర నిర్వహణకు అవసరమైన సమన్వయం చేస్తున్నారు.శిబిరంలో స్మైల్ ఫౌండేషన్ సీహెచ్ఓ ఎండీ సాదిక్‌తో పాటు వైద్యులు గడ్డం రాజకుమార్, జె. గౌతమీ, మెడ శిరీష, స్టాఫ్ నర్సులు సంధ్యారాణి, సిమియా, మానస రాజశేఖర్, పవిత్ర తదితరులు సేవలు అందించారు.

మన ప్రజాప్రతినిధి
సోమవారం 21 సెప్టెంబర్ 2026

# నేడు ఆమరణ నిరాహార దీక్షకు అక్కెం నాగరాజు సిద్ధం!

### -అనంతారం బిక్కవాగు బ్రిడ్జి నిర్మాణమే డిమాండ్
### -మండలంలోని రోడ్ల మరమ్మత్తులు వెంటనే చేయాలి
### -హామీలు నెరవేర్చలేకపోతున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

మన ప్రజాప్రతినిధి/ మనకొండూరు తేదీ 20 సెప్టెంబర్ :ఇల్లంతకుంట మండలంలోని అనంతారం బిక్కవాగుపై బ్రిడ్జి నిర్మాణం ఏండ్లు గడుస్తున్నా పూర్తి కాకపోవడంపై అక్కెం నాగరాజు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను ప్రశ్నించారు. గతంలో 'ఎమ్మెల్యే ఆన్ వీల్స్' కార్యక్రమంలో భాగంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. అయితే ఇచ్చిన నెల రోజుల గడువు ఇప్పటికే ముగిసినా పనులు పూర్తి కాలేదని ఆరోపించారు."ఓట్లు ముద్దు.. రోడ్లు వద్దా?" అంటూ ఎమ్మెల్యేను ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ప్రజలు, వారి ఓట్లు గుర్తుకొస్తాయని.. సమస్యలు పరిష్కరించాల్సిన సమయంలో మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. అనంతారం బ్రిడ్జి సమస్యపై ఎమ్మెల్యే తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు.



మండలంలోని రోడ్లు అధ్వానంగా మారడంతో మోడల్ స్కూల్ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే ఇచ్చిన నెల రోజుల గడువు ముగిసిన నేపథ్యంలో సెప్టెంబర్ 21 నుంచి తానే ఆమరణ నిరాహార దీక్షకు దిగుతానని అక్కెం నాగరాజు స్పష్టం చేశారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలిపారు.

# మానకొండూర్ ప్రజా భవనంలో గణపతి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



మన ప్రజాప్రతినిధి/ మనకొండూరు తేదీ 20 సెప్టెంబర్:మానకొండూర్ ప్రజా భవనంలో గణపతి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మానకొండూర్ నియోజకవర్గంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో బాగుండాలని శ్రీ విఘ్నేశ్వర స్వామిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట గ్రామ సర్పంచ్ మామిడి రాజు,పిఎసిఎస్ చైర్మన్ ఊట్కూరి వెంకటరమణారెడ్డి, వైస్ చైర్మన్ యాస తిరుపతి, మహిళా అధ్యక్షురాలు తీగల పుష్పలత, మండల ఉప సర్పంచ్ ల యూనియన్ అధ్యక్షుడు రామస్వామి, మానకొండూర్ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు అంతగిరి వినయ్,ఒగ్గు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అఖిల భారత పోస్టల్ గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం సమావేశం




మన ప్రజ ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట సెప్టెంబర్ 20: అఖిల భారత పోస్టల్ గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం మెదక్ డివిజన్ మొదటి సమావేశం ఆదివారం మెదక్ పట్టణంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్‌లో ఘనంగా నిర్వహించారు. సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పోస్టల్ శాఖలో పనిచేస్తున్న గిరిజన ఉద్యోగులు, సంఘం ప్రతినిధులు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కరణం పరిణీత, రవి నాయక్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులకు సంఘం నాయకులు, సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోస్టల్ శాఖలో విధులు నిర్వహిస్తున్న గిరిజన ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు సంఘటితంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగుల హక్కులు, సంక్షేమం, సామాజిక భద్రత, ఉద్యోగ పరమైన సమస్యల పరిష్కారం వంటి అంశాలపై సంఘం నిరంతరం కృషి చేయాలని సూచించారు. గిరిజన ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిన బాధ్యత సంఘంపై ఉందన్నారు. ఉద్యోగుల సంక్షేమంతో పాటు వారి కుటుంబాల అభివృద్ధికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. సంఘం మెదక్ డివిజన్ తొలి కాన్ఫరెన్స్ నిర్వహించడం పట్ల నాయకులు, ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో సంఘాన్ని మరింత బలోపేతం చేసి, పోస్టల్ శాఖలో పనిచేస్తున్న గిరిజన ఉద్యోగులందరినీ ఒకే వేదికపైకి తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం సంఘం భవిష్యత్ కార్యాచరణ, ఉద్యోగుల సమస్యలు, సంక్షేమ కార్యక్రమాలు, సంఘం బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. కార్యక్రమంలో పోస్టల్ ఉద్యోగులు, సంఘం నాయకులు, ప్రతినిధులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్ రెడ్డీ



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట సెప్టెంబర్ 20:చేగుంట మండలం మక్కారాజుపేట గ్రామ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రమేష్ ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని ఆదివారం వారి కుటుంబాన్ని పరామర్శించి భరోసా అందించిన బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి,ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలను ఎ ఆపద వచ్చిన వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని భరోసా కల్పించారు,ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు నారాయణ రెడ్డి ,గ్రామ సర్పంచ్ సురేష్ రెడ్డి ,మాజీ సర్పంచ్ కుమ్మరి శ్రీను,మాజీ ఎంపీటీసీ బాల్ నర్సిములు,గ్రామ అధ్యక్షులు స్వామి,నాయకులు శివ రాజు,నల్ల ఆంజనేయులు, జునేదు,మహేష్,రాజు,శ్రీనివాస్, ఊరడి యాదగిరి,నవీన్ ,భాను ప్రసాద్,స్వామి,శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గుర్రంపోడు మండలంలో గణనాథుల విగ్రహాలకు చందాలు పంపిణీ చేసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక :సెప్టెంబర్ 20, గుర్రంపోడు :గుర్రంపోడు మండలంలోని పలు గ్రామాల్లో గణనాథుల విగ్రహాల ఏర్పాటుకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి ఆదివారం ఆర్థిక సహాయం (చందాలు) అందజేశారు. మండల పరిధిలోని గుర్రంపోడు, కొప్పోల్, వట్టికోడు, ఎల్లమ్మోనిగూడెం తదితర గ్రామాల్లో పర్యటించిన ఆయన, అక్కడి వినాయక మండపాల నిర్వాహకులకు చందాల రూపంలో నగదును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందూ సంస్కృతీ సంప్రదాయాల ప్రకారం వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు.అనంతరం గుర్రంపోడు బీసీ కాలనీలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక నవరాత్రి ఉత్సవాల అన్నదాన కార్యక్రమంలో పాశం గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. అన్నదానాన్ని స్వయంగా ప్రారంభించిన ఆయన, యువత ఇటువంటి సేవా కార్యక్రమాల్లో ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు, కాలనీవాసులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న మహంకాళి టెంపుల్ చైర్మన్ సంద్రుగు సతీష్




మన ప్రజ ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట సెప్టెంబర్ 20: చేగుంట పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ శ్రీ లింగేశ్వర యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుడి సన్నిధిలో ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని మహంకాళి టెంపుల్ చైర్మన్ సతీష్. ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తిశ్రద్ధలతో పాటు పేదలకు, భక్తులకు అన్నదానం చేయడం ఎంతో పుణ్యప్రదమైన కార్యమని కొనియాడారు. చిన్నారులు ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ముందుండడం అభినందనీయమన్నారు.. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ శ్రీ లింగేశ్వర యూత్ సభ్యులు,మహంకాళి టెంపుల్ చైర్మన్ సంద్రుగు సతీష్. పిఎసిఎస్ మాజీ చైర్మన్ అయిత . రఘు రాములు. అయిత పరంజ్యోతి. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్. కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్. ప్రఫుల్. ఏఎంసీ డైరెక్టర్ ముజామిల్. రిపోర్టర్లు ప్రకాష్. రవీందర్. దేవేందర్. కట్ట శ్రీనివాస్. ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు. తలారి లింగం. సభ్యులు సుఖేందర్. గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కొప్పోలులో ఘనంగా వికాస తరంగిణి 'ఉచిత మహిళా ఆరోగ్య శిబిరం'



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక: సెప్టెంబర్ 20, గుర్రంపోడు:గుర్రంపోడు మండల పరిధిలోని కొప్పోలు గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామివారి సేవా సంస్థ 'వికాస తరంగిణి' ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మహిళా ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆదివారం గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో మహిళలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు. ఈ శిబిరంలో ప్రముఖ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ మాధవి రవీంద్ర నేతృత్వంలోని వైద్య బృందం మహిళలకు ఆరోగ్య పరీక్షలు చేశారు. ముఖ్యంగా మహిళల్లో వచ్చే గర్భాశయ ముఖద్వార (సర్వైకల్) మరియు రొమ్ము (బ్రెస్ట్) క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. పరీక్షల అనంతరం బాధితులకు అవసరమైన మందులను వికాస తరంగిణి తరపున ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కృష్ణమాచారి, వికాస తరంగిణి సభ్యులు, కొప్పోలు గ్రామ సర్పంచ్ మారుపాక శంకర్, ఉప సర్పంచ్ అయితగోని వెంకటేశంగౌడ్,ఉమ్మడి గ్రామాల సర్పంచులు సింగం బాలకృష్ణ రాంబాబురావు శిరీష్,శ్రీదేవి సింగం ప్రవీణ్ మరియు గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలు తమ ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని, ఇలాంటి ఉచిత శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా నిర్వాహకులు కోరారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం...




భీమవరం సెప్టెంబర్ 20 మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక :భీమవరం అన్నం పరబ్రహ్మ స్వరూపమని, దైవారాధన మించి భక్తిభావం మరొకటి లేదని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం రెస్ట్ హౌస్ రోడ్డులోని రామాలయం వద్ద శ్రీవరసిద్ధి వినాయక చవితి 4వ వార్షిక మహోత్సవంలో భాగంగా రాక్ స్టార్ యూత్ అధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన అన్న సమారాధనను ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. ఎమ్మెల్యే అంజిబాబు మహా నివేదనకు హారతులు ఇచ్చి పూజలు చేశారు. అనంతరం వేలాది మంది భక్తులు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో ఏపిఐఐసి డైరెక్టర్ చెనమల్ల చంద్రశేఖర్, బీజేపీ పట్టణ పడమర విభాగం అధ్యక్షులు వబిలిశెట్టి ప్రసాద్ రావు, రాక్ స్టార్ యూత్ సభ్యులు కొక్కిరి వంశీ, విజ్జురోతి నవీన్, కాసరపు సురేష్, అడపా లోకేష్, బొబ్బిలి ధనుష్, యిరసాల బ్రదర్స్, హితేష్, సాయి, రామ్ ప్రసాద్ భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ మహంకాళి మందిరం వినాయక అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న చైర్పర్సన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ



సదాశివపేట రిపోర్ట్ సెప్టెంబర్ 20 ( మన ప్రజాప్రతినిధి) :సదాశివపేట పట్టణం చాపలకేరి శ్రీ మహంకాళి మందిరం వినాయక మండపంనందు ఎంపల్లి నిఖిల రాజేష్ కుటుంబ సభ్యులు నిర్వహించిన వినాయకుని ప్రతేక పూజ మరియు అన్న ప్రసాద కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సదాశివపేట మున్సిపల్ చైర్మన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత మరియు 11వ వార్డు కౌన్సిలర్ వైద్యం గోపి ప్రియాంక పవన్ కుమార్, గారెల గౌరీదేవి తుల్జారామ్ దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొని గణనాతునికి ప్రతేక పూజలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న అతిథులను ఆలయ కమిటీ వారు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఇట్టి సందర్భంగా 12వ వార్డు కౌన్సిలర్ పులిమమామిడి మమత మాట్లాడుతూ సదాశివపేట పట్టణంలో 25వ తేదీన నిర్వహించే వినాయక నిమజ్జనానికి ఓ ప్రత్యేకత ఉందని, పట్టణంలో వినాయకులు ఎన్ని ఉన్నాయో వాటన్నిటికీ గణేష్ ఉత్సవ కమిటీ ద్వారా ల్యాటరీ పద్దతిలో నంబర్స్ తీశారని, ఆ నంబర్స్ ప్రకారంగానే తమ తమ వినాయకులను తొందర తొందరగా నిమజ్జనానికి తరలించాలని యువతకు సూచించారు. తదుపరి భక్తులందరికి అన్నదాన కార్యక్రమము మహంకాళి యూత్ సభ్యులు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో నల్ల సుధాకర్, శంకర్, హన్మంతు, బంటు రవి, ఆర్ కె ప్రవీణ్, కప్పల రాము, సాయి, వరుణ్, శివ, ఆకాష్, అశోక్, చరణ్, అరవింద్, మహేష్, రమేష్, నరేందర్, శశి, అఖిల్,మనోజ్, సోమ శంకర్, నాగరాజ్, ప్రశాంత్, శ్రీహరి, మొదలగు సభ్యులు పాల్గొన్నారు.

## దొమ్మాట జాతీయ మాల మహానాడు గ్రామ కమిటీ ఎన్నిక



మన ప్రజాప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం.సిద్దిపేట జిల్లా,చేర్యాల మండలంలోని దొమ్మాట జాతీయ మాల మహానాడు గ్రామ కమిటీని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.దొమ్మాట గ్రామ కమిటీ గౌరవాధ్యక్షులుగా తాండ్ర సత్తయ్య,గ్రామ కమిటీ అధ్యక్షులు తాండ్ర నర్సింలు,ఉపాధ్యక్షులు గుజక కనకయ్య,తాండ్ర ఆంజనేయులు,ప్రధాన కార్యదర్శి తాండ్ర వెంకటేష్,కోశాధికారి తాండ్ర కనకయ్య,సోషల్ మీడియా తాండ్ర సాగర్,తాండ్ర చందు, సాదుల రాకేష్ ,ముఖ్య సాలదాతలు తాండ్ర ఆంజనే యులు,సలహాదారులు తాండ్ర చంద్రయ్య,వంగపల్లి నరసయ్య,సమాధుల బిక్షపతి,తాండ్ర పరమేశ్వర్,తాండ్ర సంపత్,తాండ్ర వెంకటేష్,తాండ్ర బాలరాజు,తాండ్రరాజు,ఈ కమిటీ మా మాలలకు జరుగుతున్న అన్యాయంపై మరియు అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తుంది.ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## సారబుడ్ల చంద్రారెడ్డి సేవలు చిరస్మరణీయం



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,కొమురవెల్లి, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం .కొమరవెల్లి మండలం,రామ్ సాగర్ గ్రామ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు సారా బుడ్ల చంద్రా రెడ్డి,సేవలు చిరస్మరణీయమని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు.ఆదివారం రోజున చంద్రారెడ్డి సంతాప సభను పార్టీ మండల కార్యదర్శి తాడూరి రవీందర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సభలో ఆయన మాట్లాడుతూ చంద్రారెడ్డి,ఉన్నత చదువులు చదివి గ్రామంలో పార్టీ కోసం పేద ప్రజల కోసం ఆహర్నిశలు కృషి చేశారని కూలిరేట్ల పోరాటంలో పాలేరుల జీతాల పెంపు పోరాటంలో మందు బాగాన,నిలిచారని గ్రామంలో నెలకొన్న సమస్యలపై ఎప్పటికప్పుడు అధ్యయనం చేసి పోరాటాలు నడిపే వారని పోలాయ చెరువు గండి పూడ్చే పోరాటంలో ముందుండి చెరువును సాధించేవరకు పోరాడారని ఆయన గుర్తు చేశారు అలాంటి వ్యక్తి మన నుండి దూరం అవడం చాలా బాధాకరమైన విషయమని ఆయన అన్నారు.చంద్ర రెడ్డి,ఏ పేద ప్రజల కోసమైతే పని చేశారో ఆయన స్ఫూర్తితో మండలంలో నెలకొన్న సమస్యలపై ప్రజా పోరాటాలు నిర్వహించడమే ఆయనకు ఘనమైన నివాళి అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి,బండ కింద అరుణ్ కుమార్, చుంచనకోట సర్పంచ్ గొర్రె శ్రీనివాస్,మండల నాయకులు తేలు ఇస్తారి,తాడూరి మల్లేశం,నీల బిక్షపతి, బక్కిలి బాలకిషన్, తాడూరి నరేష్,చింతల కనకయ్య,చేర్ల శ్రీనివాస్,దాసరి మహేష్,పాకనాటి బాలు,తాడూరి అనిల్ కుమార్,చింతల ఇంద్రుడు,కాయిత ఆగంరెడ్డి,మల్లయ్య,యదయ్య,మల్లయ్య,చంద్రా రెడ్డి,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మతాలు వేరైనా.. మనసులు ఒక్కటే..!



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,జనగామ నియోజకవర్గం: జనగామ నియోజకవర్గం. జనగామ జిల్లా కేంద్రంలోనిఏడవ, పదవ,వార్డుల్లో ఏర్పాటు చేసిన గణనాథుడి మండపాలను శనివారం జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి,సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు స్వయంగా అన్నం వడ్డించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ,జనగామ నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాం క్షలు..విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.పండుగలు ప్రజలను మరింత దగ్గర చేసే వేదికలు..భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకోవడం ఆనందంగా ఉంది.మత సామరస్యానికి జనగామ ప్రతీక.. హిందూ,ముస్లిం సోదరులు కలిసిమెలిసి పండుగలు జరుపుకోవడం అభినందనీయం.ఏడవ వార్డులో సాజిద్ భాయ్ నాయకత్వంలో ముస్లిం సోదరులు స్వయంగా వచ్చి హిందూ సోదరులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేయడం, ఉత్సవాల్లో భాగస్వాములు కావడం సర్వమత సౌభ్రాతృత్వానికి నిదర్శనం.మనుషులందరం ఒక్కటే. మత విశ్వాసాలు వేర్వేరుగా ఉన్నప్పటికీ సమాజంలో శాంతి, సుఖసంతోషాలు, అభివృద్ధి ఉండాలన్నదే అందరి ఆకాంక్ష..అల్లాహ్‌ను ప్రార్థించినా.. గణేష్ మహారాజ్‌ను పూజించినా.. ప్రజలం దరికీ,మంచి జరగాలని,సమాజ శ్రేయస్సు కలగాలని కోరుకోవడమే మనందరి లక్ష్యం.పండుగల సందర్భంగా కనిపిస్తున్న శాంతి,సద్భావన,సోదరభావం నిరంతరం కొనసాగాలి.అన్నదానం గొప్ప సేవా కార్యక్రమం..భక్తులతో కలిసి అన్నదానంలో పాల్గొని స్వయంగా అన్నం వడ్డించడం సంతోషంగా ఉంది.జనగామ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురా రోగ్యాలతో ప్రశాంతంగా జీవించాలని ఆకాంక్షిస్తున్నాను.వినాయక మహారాజ్ ఆశీస్సులతో ప్రతి ఇంటా శుభం,జనగామ నియోజకవర్గంలో శాంతి,సౌభ్రాతృత్వాలు వెల్లివిరియాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

## రాణా ప్రతాప్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథం




సదాశివపేట రిపోర్టర్ సెప్టెంబర్ 20 ( మన ప్రజా ప్రతినిధి) :పర్యావరణ హితంగా కొలువైన మట్టి గణపతి.. ఘనంగా మహాగణపతి హోమం, భజనలు, అన్నదానంరాణా ప్రతాప్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 36వ వార్షిక వినాయక చవితి ఉత్సవాలు ఆధ్యాత్మిక శోభతో అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ప్రతిష్ఠించిన దివ్య మట్టి గణపతి సన్నిధిలో ఆదివారం నాడు మహా సంప్రోక్షణోత్సవం భక్తిప్రపత్తులతో జరిగింది.ఈ పవిత్ర పర్వదినాన్ని పురస్కరించుకుని వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ లోకకల్యాణార్థం "శ్రీ మహాగణపతి హోమం" శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం శ్రీ రామకళామందిర భజన బృందం ఆలపించిన భక్తి సంకీర్తనలు భక్తులను భక్తిపారవశ్యంలో ముంచెత్తాయి. భక్తులు ఆ విఘ్న నివారకుడైన రాణా ప్రతాప్ గజాననుని దివ్య మంగళ రూపాన్ని దర్శించుకుని, హోమ పూజల్లో పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలు, తీర్థప్రసాదాలు అందుకున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులందరికీ అన్నదానం (మహాప్రసాద వితరణ) చేపట్టారు.ఈ సందర్భంగా రాణా ప్రతాప్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథం మాట్లాడుతూ.. ప్రకృతిని దైవంగా భావించే మన సనాతన ధర్మంలో పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, అందుకే అందరూ మట్టి గణపతులనే పూజించి భావితరాలకు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. 36 ఏళ్లుగా సేవాభావంతో ఈ ఉత్సవాలను విజయవంతం చేస్తున్న కమిటీ సభ్యులను, సహకరిస్తున్న భక్తులను ఆయన అభినందించారు.ఈ దివ్య మహోత్సవంలో రాణా ప్రతాప్ యూత్ సభ్యులు పిల్లోడి రామ్ కుమార్, పిల్లోడి లక్ష్మణ్, చీల విషు, బొంతపల్లి శ్రీనివాస్, చీల శివ, అల్గోల సతీష్, కూచి శివ, మహాలింగం, కిరణ్, పరుసం మల్లన్న, ఎనగండ్ల వెంకటేశం, కాసాల రాము, కాసాల సీనుతో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, కాలనీవాసులు, మహిళా భక్తులు పాల్గొని స్వామివారి దివ్యాశీస్సులు పొందారు.

## బీసీ కాలనీ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భక్తుల కోలాహలం



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రికగుర్రంపోడు, సెప్టెంబర్ 20:గుర్రంపోడు మండల కేంద్రంలో శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని గుర్రంపోడులోని బీసీ కాలనీ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమం ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకోగా, యువత అంతా ఒక్కటై సామాజిక సేవా దృక్పథంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం విశేషం.ఈ అన్నదాన కార్యక్రమానికి స్థానిక కాలనీవాసులు, పలువురు ప్రముఖులు మరియు దాతలు పెద్ద ఎత్తున స్పందించి తమ వంతు ఆర్థిక, వస్తు రూపేణా సహాయ సహకారాలు అందించారు. ఈ పుణ్యకార్యక్రమానికి సహకరించిన పలువురు ముఖ్య దాతలు ప్రత్యేకంగా విచ్చేసి, పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ అన్నదానంలో గుర్రంపోడు మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు, మహిళలు, చిన్నపిల్లలు మరియు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు.వచ్చిన భక్తులందరికీ బీసీ కాలనీ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పద్ధతిగా తీర్థప్రసాదాలను వడ్డించారు. గణపతి నవరాత్రుల వేళ భక్తిభావంతో పాటు సామాజిక బాధ్యతను చాటుకుంటూ, ఇంతటి బృహత్తర సేవా కార్యక్రమాన్ని దిగ్విజయం చేసిన యువతీ యువకులను మండల కేంద్ర ప్రజలు, గ్రామ పెద్దలు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రముఖులు, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ సర్పంచ్ షబ్బుద్దీన్ ఆధ్వర్యంలో... శ్రీ ఏకదంతాయ వినాయక అన్నప్రసాద కార్యక్రమం



సదాశివపేట రిపోర్ట్ సెప్టెంబర్ 20 మన ప్రజాప్రతినిధి:సదాశివపేట మండలం మెలిగిరిపేట్ గ్రామంలో శ్రీ ఏకదంతాయ వినాయక ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ శ్రీ షబ్బుద్దీన్ నిర్వహించడంతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా 5 దంపతులు పూజా కార్యక్రమంలో కూర్చొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు, గ్రామ ప్రజలకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి సదాశివపేట వైస్ చైర్మన్ శ్రీమతి రేణుకా చిరు ( చిరంజీవి) పాల్గొని కార్యక్రమాన్ని అభినందించారు.శ్రీ ఏకదంతాయ వినాయక గ్రూప్ కమిటీ సభ్యులు అందరూ ఐక్యంగా కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేశారు. భక్తులు, గ్రామ పెద్దలు, యువత మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.శ్రీ ఏకదంతాయ వినాయక కమిటీ సభ్యులందరి సమిష్టి కృషితో అన్నప్రసాద కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించబడి

## మాజీ కౌన్సిలర్ బోట్ల శ్రీనివాస్ కుటుంబానికి ఎమ్మెల్యే పల్లా పరామర్శ



మన ప్రజాప్రతినిధి దినపత్రిక,జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం.జనగామ పట్టణ కేంద్రంలోని ముప్పై వ వార్డు మాజీ కౌన్సిలర్ బోట్ల శ్రీనివాస్ తల్లి బోట్ల చిలకమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి,ఆదివారం చిలకమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భం గా చిలకమ్మ,చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం మాజీ కౌన్సిలర్ బోట్ల శ్రీనివాస్‌తో పాటు వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే,పరామర్శించి చిలకమ్మ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.

# ఒక్క మొక్కతో వంద జన్మల పుణ్యం మహావీర్ యూత్ సంకల్పం



చిన్న శంకరంపేట్(రా)మన ప్రజాప్రతినిధి ముకుంద్ సెప్టెంబర్ 20: చిన్న శంకరంపేట:మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం రుద్రారం గ్రామంలో మహావీర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినూత్నంగా వినాయక నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు.వినాయకుని నిమజ్జనం సందర్భంగా కేవలం వేడుకలకే పరిమితం కాకుండా, పర్యావరణ పరిరక్షణలో భాగంగా శ్రీ సంగమేశ్వర స్వామి దేవాలయం వద్ద మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. గణపతి నిమజ్జనం చేసిన ప్రతి చోటా మొక్కలు నాటి గ్రీన్ గణేష్ అనే నినాదాన్ని చాటారు.ఈ సందర్భంగా మహావీర్ యూత్ సభ్యులు మాట్లాడుతూ, పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, వినాయక చవితి వంటి పండుగలను పర్యావరణ హితంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం ద్వారా భవిష్యత్ తరాలకు

# సేవ విభూషణ్ అవార్డు అందుకున్న ఎర్ర యాదగిరి ఎస్సీ కాలనీ ప్రజలు గణ సన్మానం

మన ప్రజా ప్రతినిధి తేదీ20 9 2026 తిరుమలగిరి మండల పరిధిలోని తాటిపాముల గ్రామములో ఎర్ర యాదగిరి గారికి రవీంద్రభారతిలో సేవ వీభూషణ్ అవార్డు జి సి ఎస్ వల్లూరి ఫౌండేషన్ తెలంగాణ సాంస్కృతిక శాఖ సౌజన్యంతో అందించిన సామాజిక కార్యకర్త సేవ విభూషణ్ అవార్డు ఎర్ర యాదగిరి గారికి ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం డాక్టర్ బాబు మోహన్ మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాల చారి చేతుల మీదుగా సేవ వి భూషణ్ అవార్డు అందుకున్న ఎర్ర యాదగిరి గారికి తాటిపాముల ఎస్సీ కాలనీ ప్రజలు మాదిగ బిడ్డ అయి ఉండి ఈ అవార్డు అందుకోవడంమాకు చాలా సంతోషంగా ఉందని ఎస్సీ కాలనీలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి సన్మానించినారు ఈ కార్యక్రమంలో కుల పెద్దమనుషులు మాదిగ పెద్ద మేతరి మల్లెపాక యాదగిరి సార్ కోళ్ల మేతరి వంటపాక వెంకన్న వార్డ్ మెంబర్లు బాకీ ఎల్లమ్మ వార్డు మెంబరు ఎర్ర సుధాకర్ ఎర్ర ప్రియాంక నరసింహ మాజీ సర్పంచ్ ఎర్ర శోభ శ్రీనివాస్ ఉప సర్పంచ్ బోనాసి ఎల్లమ్మ సోమయ్య బాకీ ఎల్లమ్మ రిటైర్మెంట్ ఎంప్లాయ్ ఎర్ర సోమయ్య మెంబర్స్ ఎర్ర సుధాకర్ తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు










# బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర మహాసభలకు సిద్ధం కావాలి




హైదరాబాద్ (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక )నవంబర్ 21 మరియు 22వ తేదీలలో రంగారెడ్డి జిల్లాలో జరగనున్న బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర మహాసభలకు రాష్ట్ర యంత్రాగం సంసిద్ధం కావాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు పిలుపునిచ్చారు ఆదివారం నాడు హైదరాబాదులోని హిమాయత్ నగర్ లో గల బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయంలో ఆ సంఘం రాష్ట్ర సమావేశంలో జరిగిన నిర్ణయాలను పాత్రికేయులకు తెలియజేస్తూ..... అక్టోబర్ 31వ తేదీ నాటికి సభ్యత్వాలు పూర్తి చేసి మండల మరియు జిల్లా మహాసభలు పూర్తి చేయాలని మరియు నవంబర్ 21,,, 22వ తేదీలలో రంగారెడ్డి జిల్లాలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలని అందుకొరకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ముఖ్యంగా అన్ని జిల్లా కేంద్రాల్లో సభలు సమావేశాలు సెమినార్లు నిర్వహించాలని చాలా కాలశీ తర్వాత కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన జన గణనలో కుల గణన ను చేపట్టాలని, కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 40 ప్రశ్నలతో కూడిన గెజిట్ ప్రశ్నావళి ని రద్దుచేసి అన్ని రాజకీయ పక్షాలతో మరియు బీసీ సంఘాలతో న్యాయ కోవిదులతో సమావేశ ఏర్పాటు చేసి వారి సూచనల ద్వారా మాత్రమే నూతన ప్రశ్నావళిని తయారు చేయాలని ,, అలాగే తెలంగాణ ప్రభుత్వం శాసనసభలో ఆమోదించిన స్థానిక సంస్థల 42% రాజకీయ రిజర్వేషన్ బిల్లును షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చాలని కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలనే డిమాండ్స్ తో రౌండ్ టేబుల్ సమావేశాలు సెమినార్లు నిర్వహించి మహాసభలను విస్తృతంగా ప్రచారం చేసి విజయవంతం చేయాలని వారు కోరారు బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర నాయకులుకలవేణి శంకర్, సూచనల మేరకు పలు నిర్ణయాలు చేసినట్లు వారు తెలియజేస్తూ వాటి అమలుకు అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు ఆఫీస్ బేరర్లు కృషి చేయాలని అన్నారు వారి వెంట బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి, రాష్ట్ర సహాయ కార్యదర్శి సిహెచ్ దశరథ పల్నాటి యాదయ్య చింతకింది కుమారస్వామి అశోక్ యల్ శ్రవణ్ కుమార్ వనం సత్యనారాయణ ప్రమీల ఉన్నారు

# విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్:శ్రీ విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని హెచ్‌బీ కాలనీ డివిజన్ ఫేజ్-1 గ్రౌండ్‌లో విశ్వబ్రాహ్మణ సంఘం కాప్రా సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన 20వ యజ్ఞ మహోత్సవంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు, యజ్ఞ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా విశ్వకర్మ భగవానుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, సుఖసంతోషాలు వెల్లివిరియాలని వారు ఆకాంక్షించారు .విశ్వబ్రాహ్మణుల సాంప్రదాయాలు, కళలు,వృత్తి నైపుణ్యాలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నూతలపాటి మల్లికార్జున, చైర్మన్ కేసోజు లక్ష్మీనారాయణ చారి, యజ్ఞ కమిటీ అధ్యక్షులు సద్గుణ చారి, కేసోజు శ్రీనివాస చారి, సమ్మని మురళీ చారి, శ్యాంసుందర్ చారి, సమ్మని సత్యనారాయణ చారి, మునుగంటి రాంప్రదీప్, అమ్మనబోలు శ్రీనివాస చారి, బ్రహ్మచారి, పాండు చారి, శంకర్, వెంకటాద్రి, వాసుచారి, భీష్మ చారి, పవన్ చారి, విష్ణు చారి, మల్లేష్ గౌడ్, నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.






# అక్రమంగా భూములు కబ్జా చేసిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి




మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం.సిద్దిపేట జిల్లా ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కార్యాలయంలో బోదాసు మైసయ్య అధ్యక్షతన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి అందె బీరన్న మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో భూముల కబ్జాలపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మాజీ మంత్రి హరీశ్‌రావు గత పది సంవత్సరాలుగా లక్షల కోట్ల రూపాయలు దోచుకున్నారని,ఎస్సీ, బీసీ,మైనార్టీలకు చెందిన భూములను లాక్కొని కోట్ల రూపాయలు సంపాదించుకున్నారని అందె బీరన్న ఆరోపించారు.ప్రభుత్వం వెంటనే ఆయా భూములను స్వాధీనం చేసుకుని పేద ప్రజలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.సిద్దిపేట పట్టణంలో చిన్నస్థాయి నాయకులు సైతం ఎకరాలకు ఎకరాలు కబ్జా చేశారని,పేదల ప్లాట్లను గుంజుకున్నారని,ప్రభుత్వ భూములను ఆక్రమించి చుట్టూ సిమెంట్ పలకలు ఏర్పాటు చేసుకున్నారని ఆయన ఆరోపించారు. కొందరు అపార్ట్‌మెంట్లు నిర్మించి వాటిని అద్దెలకు ఇస్తున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వ భూములను,పేదల భూములను అక్రమంగా ఆక్రమించిన వారిపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి, భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ డిమాండ్ చేసింది.ఎర్రవల్లిలోని ఎకరాల కొద్దీ భూములను కూడా ప్రభుత్వం స్వాధీనం చేసుకుని పేదలకు పంపిణీ చేయాలని జిల్లా కమిటీ కోరింది.ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు వడ్ల రాజు,దుబ్బాక నియోజకవర్గ నాయకుడు కనకరాజు,కొండపాక మండల కార్యదర్శి అంజయ్య,జిల్లా నాయకురాలు జ్యోతి తదితరులు పాల్గొన్నారు

# నూతన భవన నిర్మాణంపై ప్రజల అభ్యంతరం

## పాత భవనం ఉన్న ప్రదేశంలోనే నిర్మించాలని మండల ప్రజల డిమాండ్



మఠం పల్లి : ( మన ప్రజా ప్రతినిధి దినపత్రిక )మఠంపల్లి మండల రెవెన్యూ కార్యాలయానికి నూతన భవనం నిర్మాణం కోసం రూ.2.25 కోట్ల నిధులు మంజూరైనట్లు సమాచారం. అయితే ప్రస్తుతం ఉన్న పాత రెవెన్యూ కార్యాలయ భవనం ఉన్న ప్రదేశంలో కాకుండా మరోచోట నూతన భవనం నిర్మించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు సమాచారం రావడంతో మఠంపల్లి మండల ప్రజలు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం ఉన్న మండల పరిషత్ ఆవరణలోనే రెవెన్యూ కార్యాలయం ఉండటంతో పాటు మండల పరిషత్ కార్యాలయం, వ్యవసాయ కార్యాలయం, ఎంఈఓ కార్యాలయం, మండల సమాఖ్య భవనం, ఉపాధి హామీ కార్యాలయం, మహిళా సంక్షేమ భవనం తదితర ప్రభుత్వ కార్యాలయాలు ఒకే ప్రాంగణంలో ఉన్నాయి. దీంతో వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు ఈ ప్రదేశం సౌకర్యవంతంగా ఉందని ప్రజలు పేర్కొంటున్నారు.పస్తుతం ఉన్న మండల పరిషత్ ఆవరణ చాలా విశాలంగా ఉన్నప్పటికీ, దానిని వదిలి మరో ప్రదేశంలో రెవెన్యూ కార్యాలయ నూతన భవనం నిర్మించాల్సిన అవసరం ఏమిటని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వ స్థలంలోని నాలుగు దిక్కుల ప్రాంతాలు ఆక్రమణలకు గురవుతున్నాయని, ఈ ప్రాంగణాన్ని వదిలిపెడితే భవిష్యత్తులో మరింత ఆక్రమణలకు అవకాశం ఏర్పడే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వానికి చెందిన విశాలమైన ప్రాంగణాన్ని ప్రజా అవసరాలకు వినియోగించేలా, ప్రస్తుతం ఉన్న పాత రెవెన్యూ కార్యాలయ భవనం ఉన్న ప్రదేశంలోనే నూతన భవనాన్ని నిర్మించాలని మండల ప్రజలు కోరుతున్నారు. నూతన భవనం నిర్మాణ స్థలంపై అధికారులు స్పష్టత ఇవ్వడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉండే ప్రదేశంలో నిర్మాణం చేపట్టాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# వినాయక మండపాలు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ పరిధి చంద్రపురి కాలనీ డివిజన్,జవహర్ నగర్ డివిజన్ లో ఏర్పాటుచేసిన పలు వినాయక మండపాలలో నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా కొలువుదీరిన విగ్నేశ్వరులను సందర్శించి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నప్రసాదం కార్యక్రమాల్లో పాల్గొన్న చంద్రపురి కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్.ఈ సందర్భంగా మాట్లాడుతూ గణనాథుని ఆశీర్వాదం ప్రజలందరిపై ఉండాలని సుఖ సంతోషాల అష్టైశ్వర్యాలు కలగాలని ప్రార్థించానని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బింగి లావణ్య సతీష్ గౌడ్,గొడుగు వేణు ముదిరాజ్, మాజీ కుతాడి కార్పొరేటర్ సాయికుమార్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వినయ్,స్థానిక నాయకులు అశోక్ గుప్తా, బల్లి శ్రీధర్,వెంకటయ్య యాదవ్,యాదగిరి యాదవ్, నవీన్, శివ తో పాటు వినాయక మండపం నిర్వాహకులు పాల్గొన్నారు.



# పబ్బతి హనుమాన్ మందిరంలో వెలసినటువంటి విగ్నేశ్వరుని శోభాయాత్ర

( ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక టేక్మాల్):టేక్మాల్ పట్టణంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా విఘ్నేశ్వర స్వామివారికి ప్రతి రోజు పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, నిర్వహించారు.వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య గణనాథునికి విశేష పూజలు నిర్వహించి, శోభాయాత్రకు బయలుదేరాడు భక్తులు భక్తి పారవశ్యంతో పూజల్లో పాల్గొన్నారు. విఘ్నేశ్వరుడు తమ జీవితాల్లోని విఘ్నాలను తొలగించి, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం ప్రసాదించాలని భక్తులు ప్రార్థించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదం స్వీకరించారు ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు ఆలయ నిర్వాహకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారుమరియు ప్రజాప్రతినిధులు యువకులు టేక్మల్ గ్రామ సర్పంచ్ తిమ్మిగారి సుధాకర్, దొడ్ల శ్రీనివాస్ , భాస్కర్ , గణేష్, ప్రవీణ్, రాము, నాగరాజు, నాయికోటి శివరాజ్, సత్యం, గాండ్ల రాజు, శివ గౌడ్, దొడ్ల నాగరాజు, బొట్ల సత్యం, జయవర్ధన్, శ్రీరామ్, మల్లేశం, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



## వేల్పుగొండలో హెరిటేజ్ వాక్ చారిత్రక కట్టడాలను సందర్శించిన పర్యటకులు




(ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక టేక్మాల్):మండల పరిధిలోని వేల్పుగొండ గ్రామంలో కాకతీయుల కాలం నాటి శ్రీ తుమ్మరేశ్వర స్వామి ఆలయం వద్ద ఆదివారం 'మెతుకుసీమ వైభవం' ఆధ్వర్యంలో బుర్ర సంతోష్ పర్యవేక్షణలో హెరిటేజ్ వాక్ నిర్వహించారు. ఆలయంలో వెలిసినటువంటి స్వయంభు లింగేశ్వరుని విగ్రహానికిఅర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీ తుమ్మరేశ్వర స్వామి ఆలయ చారిత్రాత్మకమైన ప్రాదన్యాన్ని పర్యాటక బృందానికి వివరించి ప్రాంతంలోని చారిత్రాత్మక పురావస్తు సాంస్కృతిక సంపదను భావితరాలకు పరిచయం చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీరుడి దాసు, ఉప సర్పంచ్ ఎంపీ సుధాకర్, సిటిజన్స్ ఫోరమ్ అధ్యక్షులు కొండల్ రెడ్డి, పర్యాటక బృందం సభ్యులు, గ్రామ పెద్దలు లింగమయ్య, తుపాకీ ఆంజనేయులు, అబ్బనీ ప్రకాష్, మోహన , యాదగిరి, చకినాల రాజు, కళాలి సాకేత్ గౌడ్, మూడ వెంకటేశం, అంజయ్య, జట్టిగారి సాయిలు, మూడ అంజయ్య, బోయిని శ్రీకాంత్, దాసరి నాగరాజు, రాములు, దుర్గయ్య తదితరులు ఉన్నారు

## శామీర్పేట్ చెరువులో వినాయక నిమర్జనాలు పర్యవేక్షించిన అధికారులు




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్:శామీర్పేట్ చెరువు దగ్గర వినాయకుని నిమర్జనాలు జరుగుతున్న ప్రదేశమును ఆదివారం రోజున మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ వినయ్ కృష్ణారెడ్డి ,మల్కాజ్గిరి జోనల్ కమీషనర్ సంచిత్ గంగవార్,అక్కడ జరుగుతున్నటువంటి పనులను పర్యవేక్షించడం జరిగినది మరియు పోలీస్ డిపార్ట్మెంట్ వారికి హెల్త్ డిపార్ట్మెంట్ వారికి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియ చేయడం జరిగినది.అదే విధంగా శామీర్పేట్ చెరువు దగ్గర ఏర్పాటు చేసినటువంటి మొబైల్ టాయిలెట్స్ ని పరిశీలించి ఎప్పటికప్పుడు శుభ్రముగా ఉంచగలరు అని కీసర సర్కిల్ డిప్యూటి కమీషనర్ జి రామలింగం గారికి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కీసర సర్కిల్ ఈఈ లక్ష్మణ్ , మెయింటనెన్స్ డి ఇ మాధవ చారి,ఎస్ డబ్ల్యు ఎం డి ఇ సంతోష్ , ఎ ఇ నిరీషా మరియు సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సర్వేల్ గురుకులాన్ని సందర్శించిన...

## తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ గౌరవ శ్రీ బక్కి వెంకటయ్య



మన ప్రజాప్రతినిధి అక్బర్ పేట బొంపల్లి మండల్ సిద్దిపేట జిల్లా//చౌటుప్పల్:తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ గౌరవ శ్రీ బక్కి వెంకటయ్య చౌటుప్పల్లోని సర్వేల్ గురుకులాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గురుకులంలో విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన, విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు తదితర అంశాలను చైర్మన్ పరిశీలించారు.ఈ సందర్భంగా చైర్మన్ శ్రీ బక్కి వెంకటయ్య గారు మాట్లాడుతూ, సర్వేల్ గురుకులం ఎందరో మహనీయులను తీర్చిదిద్దిన గొప్ప విద్యాసంస్థగా ప్రత్యేక గుర్తింపు పొందిందని అన్నారు.సర్వేల్ గురుకులం అందించిన స్ఫూర్తితో రాష్ట్రంలో మరెన్నో గురుకుల విద్యాసంస్థలు ఏర్పడి, ఎంతోమంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని పేర్కొన్నారు.గురుకుల విద్యాసంస్థలు విద్యార్థులకు కేవలం విద్యను అందించడమే కాకుండా, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలు, మానవీయ విలువలను పెంపొందించేలా కృషి చేయాలని చైర్మన్ సూచించారు. విద్యార్థుల భవిష్యత్తుకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు.సర్వేల్ గురుకులం సందర్శనలో భాగంగా విద్యార్థులతో చైర్మన్ ఆత్మీయంగా ముచ్చటించారు.వారి విద్యా ప్రగతి,భవిష్యత్ లక్ష్యాలు,విద్యా సంబంధిత అంశాలు, గురుకులంలో అందుతున్న సౌకర్యాలపై వారితో సుదీర్ఘంగా చర్చించారు. విద్యార్థులు తమ అభిప్రాయాలను, సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు.అనంతరం చైర్మన్ శ్రీ బక్కి వెంకటయ్య విద్యార్థులతో కలిసి మొక్కను నాటారు.పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, విద్యార్థులు చిన్ననాటి నుంచే ప్రకృతి పరిరక్షణపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.లీవిద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన విద్యా మరియు మౌలిక వసతుల కల్పనపై సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.సర్వేల్ గురుకులం తన స్ఫూర్తిదాయకమైన విద్యా ప్రస్థానాన్ని కొనసాగిస్తూ భవిష్యత్ తరాలకు మరింత మంది ప్రతిభావంతులను అందించాలని చైర్మన్ శ్రీ బక్కి వెంకటయ్య ఆకాంక్షించారు.అనంతరం చైర్మన్ వెంకటయ్య ని మరియు కమిషన్ సభ్యులను గురుకుల పాఠశాల వారు శాలువాతో సన్మానం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంలో చైర్మన్ వెంకటయ్య తో పాటు కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, రాంబాబు నాయక్,గురుకుల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు,ఇతర ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## అధైర్య పడొద్దు కార్యకర్తలకు అండగా ఉంటాం

## ఏఎంసీ చైర్మన్ మీసం మహేందర్ యాదవ్



మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక సెప్టెంబర్ 20 చిన్నకోదూరు:కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసే కార్యకర్తలకు కష్ట సుఖాల్లో అండగా ఉంటామని ఏఎంసీ చైర్మన్ మీసం మహేందర్ అన్నారు. మండల పరిధిలోని రంగాయపల్లిలో కాంగ్రెస్ నాయకులు కూతురు మహేందర్ రెడ్డి తండ్రి ఇటీవల అనారోగ్యం తో మృతి చెందాడు. ఆదివారం ఆ కుటుంబాన్ని నంగునూరు ఏఎంసీ చైర్మన్ దేవులపల్లి యాదగిరితో కలిసి పరామర్శించారు. దుఃఖంలో ఉన్న ఆ కుటుంబాన్ని పరామర్శించి అధైర్యపడవద్దని మనోధైర్యం కల్పించారు. అన్ని విదాలుగా కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమం లో విఠలాపూర్ సర్పంచ్ దాసరి ఎల్లయ్య, అల్లీపూర్ ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మీసం రాజు,ఐలయ్య,కాంగ్రెస్ నాయకులు పొన్నాల రాజేష్,పంతం శ్రీనివాస్, హరిబాబు, రాజేష్,చంద్రశేఖర్, గంగుల రవి, మధు సుధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేటలో ఘనంగా వినాయక నవరాత్రోత్సవాలు



మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక సెప్టెంబర్ 20 సిద్దిపేట:సిద్దిపేట పట్టణంలో శ్రీ సిద్ధి వినాయక నవరాత్రోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఆదివారం పట్టణంలోని వివిధ వార్డుల్లో గణేష్ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాల్లో సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.12వ వార్డు ఇంచార్జ్ వల్లెపు పవన్ కుమార్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవ కమిటీ, గజానన స్నేహ బృందం, లలిత పరమేశ్వరి అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ సిద్ధి వినాయక నవరాత్రోత్సవాల్లో పూజల హరికృష్ణ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు.అలాగే 10వ వార్డులో అంజనీ పుత్ర అసోసియేషన్, టీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు చెంది శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం అందించారు. వినాయక నవరాత్రోత్సవాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని పూజల హరికృష్ణ గారు అన్నారు. ఉత్సవ కమిటీలు భక్తుల కోసం అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.అంతకు ముందు సిద్దిపేట ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో నిర్వహించిన డ్రాలో విజేతలుగా నిలిచిన మహిళలకు పూజల హరికృష్ణ బహుమతులు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమాల్లో ఆత్మ కమిటీ చైర్మన్ పూజల గోపికృష్ణ, మైనారిటీ సెల్ జిల్లా చైర్మన్ రషద్,సలీం,వాహబ్, డీసీసీ కార్యదర్శి కొత్త మహిపాల్ రెడ్డి, ఎర్ర మహేందర్, ఏఎంసీ వైస్ చైర్మన్ వంశీ, దేశెట్టి నరేష్, వల్లెపు పవన్ కుమార్, చోట అజమాత్, జనార్దన్ రెడ్డి, వివిధ ఉత్సవ కమిటీల సభ్యులు, అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీ వాసులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వినాయక మండపాలు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ పరిధి చంద్రపురి కాలనీ డివిజన్,జవహర్ నగర్ డివిజన్ లో ఏర్పాటుచేసిన పలు వినాయక మండపాలలో నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా కొలువుదీరిన శ్రీ విఘ్నేశ్వరుడిని సందర్శించి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నప్రసాదం కార్యక్రమాల్లో పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చామకూర మహేందర్ రెడ్డి.ఈ సందర్భంగా మాట్లాడుతూ గణనాధుని ఆశీర్వాదం ప్రజలందరిపై ఉండాలని సుఖ సంతోషాల అష్టైశ్వర్యాలు కలగాలని ప్రార్థించానని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొండల్ ముదిరాజ్,మాజీ తొలి మేయర్ మేకల కావ్య, మాజీ కార్పొరేటర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కాలనీ వాసులతో పాటు వినాయక మండపం నిర్వాహకులు పాల్గొన్నారు.

## పూజలు.. పలకరింపులు.. అన్నదానం.. గణపతి ఉత్సవాల్లో పల్లా సందడి!

మన ప్రజాప్రతినిధి దినపత్రిక,జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం.వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అదివారం జనగామ జిల్లా కేంద్రంలో భక్తులతో కలిసి జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి,సందడి చేశారు.పట్టణంలోని పలు వార్డుల్లో ఏర్పాటు చేసిన గణ పతి మండపాలను ఆయన సందర్శించి కొలువుదీరిన గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు,యువత, ఉత్సవ కమిటీ సభ్యులు,భక్తులతో ఎమ్మెల్యే,ఆత్మీయంగా మమేకమయ్యారు. మండపాల వద్దకు ఎమ్మెల్యే చేరుకో గానే భక్తులు,స్థానికులు ఉత్సాహంగా స్వాగతం పలికారు. గణనాథుడి ఆశీస్సులతో జనగామ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని,నియోజకవర్గం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.జనగామ పట్టణంలోని ఒకటవ,పద్నాలుగవ,వార్డుల్లో ఏర్పాటు చేసిన గణపతి మండపాలను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,సందర్శించారు.ఈ సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తిశ్రద్ధ లతో గణపతి నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులను ఎమ్మెల్యే,అభినందించారు.జనగామ పట్టణంలోని పదిహేడవ వార్డులో ఏర్పాటు చేసిన గణపతి మండ పాలను కూడా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,సందర్శించారు.గణ నాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థించారు.అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే,పాల్గొన్నారు.భక్తులకు స్వయంగా భోజనం వడ్డించారు.ఈ సందర్భంగా భక్తులతో ఆత్మీయంగా మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.వినాయక నవరాత్రి ఉత్సవాలు కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలకే పరిమితం కాకుండా సామాజిక సేవ,సోదరభావం,ఐక్యతకు ప్రతీకగా నిలవాలని ఎమ్మెల్యే పల్లా,అన్నారు.గణపతి ఉత్సవాల సంద ర్భంగా అన్నదానం,సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీ యమన్నారు.గణపతి మండపాల వద్ద భక్తులకు

## శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్యే మల్లారెడ్డి




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్:మేడ్చల్ నియోజకవర్గం కీసర సర్కిల్ మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధి జవహర్ నగర్ లో శ్రీ విరాట్ విశ్వ బ్రాహ్మణ సంఘం వారి ఆధ్వర్యంలో జరిగిన శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ మంత్రివర్యులు మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో



బిఆర్ఎస్ అధ్యక్షులు కొండల్ ముదిరాజ్,మాజీ తొలి మేయర్ మేకల కావ్య, మాజీ కార్పొరేటర్లు పల్లపు రవి,ఆలూరి సంగీత రాజశేఖర్,జిట్టా శ్రీవేణి శ్రీనివాస్ రెడ్డి, శ్రీ విరాట్ విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు రమేష్ చారి, తాటికొండ శ్రీరాములు చారి, పిన్నోజు సుధాకర్ చారి, మారోజు సోమాచారి, భాషపల్లి రమేష్ చారి, భాషపల్లి దయాకర్ చారి,బిఆర్ఎస్ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.